
NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426, Chittoor

పత్రికా ప్రకటన

పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు: ఉపకులపతి ఆచార్య మల్లయ్య

తేదీ : 19.09.2026

నెట్ జీరో–ఆరోగ్యకరమైన క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా శనివారం గుడిపల్లి మండలం కుప్పిగానపల్లి పంచాయతీలో ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అక్కడ జరిగిన కార్యక్రమానికి ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మల్లయ్య. గుడిపల్లి మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ , ద్రావిడ విశ్వవిద్యాలయం కోఆర్డినేటర్ హర్షవర్ధన్ తో కలిసి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కుప్పిగాని పల్లి పంచాయతీ కేంద్రంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల నిర్వహిస్తున్న క్లినిక్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మల్లయ్య, ఎంపీడీవో రాధాకృష్ణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ హర్షవర్ధన్ భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా ద్రవిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి మల్లయ్య మాట్లాడుతూ... కుప్పగానిపల్లి గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలన్న అంశాలపై గ్రామస్తులకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, పచ్చదనం ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలాగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు. చర్యలు చేపట్టాలి.

అనంతరం గుడిపల్లి మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ మాట్లాడుతూ.... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా నివారించవచ్చని ప్రజలకు ఈ విషయాన్ని విద్యార్థులు వివరించాలని ఆయన కోరారు. అంతేకాక ప్లాస్టిక్ ను ఎక్కడపడితే అక్కడ వేయరాదని ప్రతి ఒక ఇంట్లో  ఒక ప్లాస్టిక్ బకెట్ పెట్టుకొని అందులో తడి, పొడి చెత్తలను వేసి, ప్రతిరోజు పంచాయతీ వారి వాహనదారులకు అప్పగించాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ కవర్లను ఎక్కడపడితే అక్కడ వేయడం వలన జరిగే నష్టాలు గురించి ఆయన వివరించారు.

అనంతరం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ద్వారా ప్రతినెల మూడవ శనివారం పచ్చదనం పరిశుభ్రత లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్లు వారిగా స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కుప్పిగానపల్లి పంచాయతీ కేంద్రంలోని  పురవీధుల్లోని తడి పొడి చెత్తలను తొలగించారు. అలాగే ప్లాస్టిక్ కవర్లను బాటల్స్ ను కూడా తొలగించారు

రోడ్డుకు ఇరుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు

అక్కడ జరిగిన  కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన కోఆర్డినేటర్ హర్షవర్ధన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి. వరదరాజులు, డాక్టర్ హేమలత, మూడవ యూనిట్ కు సంబంధించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు , గుడిపల్లి ఎంపీడీవో రాధాకృష్ణ,

కుప్పిగానిపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది, సోషల్ వెల్ఫేర్ అధికారి హస్తం ,అలాగే తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ జడ్పిటిసి ఎస్ ఆర్ చంద్రప్ప , తెలుగుదేశం పార్టీ నాయకులుఎస్వీ రామచంద్రుడు, కుప్పిగానపల్లి టిడిపి పార్టీ ప్రెసిడెంట్ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

డా. ఎస్. నరేష్, పి ఆర్ ఓ, ద్రావిడ విశ్వావిద్యాలయం, కుప్పం